# 10

# నాయకత్వ దిశగా "అడుగులు"

హంగేరీలోని స్జొల్నోక్‌లో ఆరేళ్ళ పాటు మిషనరీగా పనిచేసిన తరువాత స్థానిక సంఘ నాయకుడు, నా స్నేహితుడైన గ్యూలా సూట్‌తో నేను నా కుటుంబంతో సహా అమెరికాకు వెళ్ళాలనుకుంటున్నానని చెప్పాను. ఆ వార్తతో మా ఇద్దరి కళ్లలో నీళ్ళు తిరిగాయి. కానీ అదే గదిలో వేరొకరు వేరే కారణంతో ఏడుస్తున్నారు. నా ఒక్క సంవత్సరం వయస్సున్న పాప నడక నేర్చుకుంటుంది. అయినా తనంతట తానుగా అడుగులు వేసేందుకు భయపడుతోంది. మా దుఃఖం పాప ఏడుపు మధ్యలో ఆమె భయాన్ని వదిలి లేచి నిల్చుని గదిలో అడుగులు వేసింది. అప్పుడు మా పాప మొదటి అడుగులకు ఆనందిస్తూనే స్జొల్నోక్ సంఘ భవిష్యత్ నాయకునిని ఓదారుస్తున్నాను.

"నువ్వది చూశావా?" అని గ్యూలాను అడిగాను. "అవునన్నాడు." "దానర్థం ఏంటో నీకు తెలుసా?" అని అడిగాన్నేను. "నాకు కూడా మొదటి అడుగులు వేసి నడక నేర్చుకునే సమయం" అన్నాడతడు.

నాయకునిగా రావడం అంటే, నడక నేర్చుకోవడం వంటిది. టాడ్లర్ నిలబడడం, అడుగులు వేయడం, చివరిగా నడవడం నేర్చుకుంటుంది. అదే విధంగా, సంఘ భవిష్యత్ నాయకులు తమ నాయకత్వ హోదాల్లో మెరుగావ్వాలి.

*ఎలా నిల్చోవాలో నేర్చుకోవడం.* కొన్ని సార్లు వెంటనే బాధ్యతలు ఇచ్చేయడం వంటి తప్పులు మిషనరీలు చేస్తుంటారు. సంఘానికి వచ్చే క్రైస్తవుడు తన కాలాన్ని శిక్షణలో గడుపుతున్నాడు. మనమేమీ ప్రయత్నింపకుండానే ఎలా ప్రార్థించాలో, ఎలా పాడాలో, ఎలా బోధించాలో నేర్చుకుంటాము. భవిష్యత్ నాయకులు క్రైస్తవ్యంలోకి రాగానే, వివిధ సంఘ కార్యక్రమాలను ఎలా నడిపించాలో మిషనరీలు ఓపిగ్గా నేర్పించాలి. సంఘాన్ని నడిపించడం గురించి నేర్పిస్తూనే, దేవుని సంఘాన్ని నడిపించినప్పుడు దేవుడు వారిని ఎలా వాడుకుంటాడు, వారి జీవితం ఎలా మారుతుంది అన్న విషయాల్ని వారితో వ్యక్తిగతంగా చర్చించాలి.

*ఎలా అడుగులు వేయాలో నేర్చుకోవడం.* సంఘాన్ని ఎలా నడిపించాలో నేర్చుకున్న తరువాత వారి తలాంతులను వినియోగించుకునే అవకాశాల్ని మిషనరీలు భవిష్యత్ సంఘ నాయకులకు ఇవ్వాలి. నాయకత్వ శిక్షణలో ఇది కష్టతర విషయమే. ఎందుకంటే, ఆ భవిష్యత్ నాయకుడు తన శక్తికి మించి ఎక్కువగా తనను తాను చూపించుకోవాలనుకుంటాడు. చిన్న పిల్లలు నడక నేర్చుకునే సమయంలో రెండు ఆడుగులు వేసి పడిపోయినట్లు, భవిష్యత్ సంఘ నాయకులు కూడా సంఘం ఎదుట కన్నీళ్లు. ఆనందానుభవాన్ని అనుభవించాలి. అలాగే వాక్యానుసారంగా, ఎలా వ్యక్తిగత కష్టాలను, శ్రమలను సహించాలో అతడు నేర్చుకోవాలి.

కదులుతున్న టాడ్లర్‌ను పట్టుకునే ప్రయత్నం తల్లిదండ్రులు చేయకూడదు. అలాగే భవిష్యత్ సంఘ నాయకుల ప్రసంగాల పొరపాట్లు, ఆరాధనా క్రమాల తత్తర పాట్లలో మిషనరీలు వెంటనే కల్పించుకోకూడదు. వారు తప్పుల్ని చేసేలా జరుగనియ్యాలి. వాటి ద్వారా వారు పాఠాలు నేర్చుకుంటారు. వారికి నిరుత్సాహం ఎదురైనప్పుడు, చెడు మాటలు

ఎదురైనప్పుడు, మిషనరీలు వారిని ప్రోత్సాహించి, తరువాత అవకాశంలో మెరుగ్గా ఉండేలా ప్రోత్సహించాలి.

*ఎలా నడవాలో నేర్చుకోవడం.* ఈ ఆఖరి దశ నేర్చుకోవడం మరియు అనుభవం మీద ఆధారపడియుంటుంది. ఇప్పటి వరకు భవిష్యత్ నాయకులు నేర్చుకున్నారు. అలాగే, వారు నేర్చుకున్నది నాయకత్వ స్థానాల్లో పాల్గొనడం ద్వారా అభ్యాసం చేశారు. ఇక ఇప్పుడు, నడక నేర్చుకుని, వాక్యాధార నాయకత్వంలో తమ సామర్థ్యం కొద్దీ పరుగెత్తుతారు వారు మంచి పాఠాలను బోధించడమే గాకుండా సంఘస్థుల సమస్యలను సావధానంగా వింటారు. సంఘం ఎదుట ఎలా ప్రార్థించాలో దేవునిలో వ్యక్తగతంగా ఎలా సంభాషించాలో వారికి ఇప్పుడు తెలుసు.

ఒక మిషనరీ సంఘంలో మూడు సంవత్సరాలున్నా, ముప్పై సంవత్సరాలున్నా అతడు ఏదో రోజు వదిలి వెళ్ళాల్సిందే! నాయకత్వ శిక్షణ అనేది ఒకరి పరిచర్యలో భాగంగా ఉండాలి. ఇది ఒక రోజున సంఘం తన కాళ్ల మీద తాను నిలబడేలా చేయడమే గాకుండా ప్రస్తుత నాయకత్వాన్ని ఇంకనూ బలపరచి మరింత స్థానిక నూతన నాయకులను లేవనెత్తి సువార్త ప్రకటనకై మార్గం సుగమం చేస్తుంది. ఎవరూ నడకతోనే పుట్టనట్లే ఏ నాయకుడూ బాప్తిస్మ నీళ్ళలో పుట్టడు. మహా ఆజ్ఞను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తుండగా, సంఘ భవిష్యత్, ఫలభరిత పరిచర్య ఎదుగుదల నిమిత్తం కృషి చేద్దాం.

తిమోతి పాల్ వెస్ట్‌బ్రూక్

*1995 నుండి 2003 వరకు హంగేరిలోని స్జొల్నోక్‌కు తిమోతి పాల్ వెస్ట్‌బ్రూక్ మిషనరీగా పని చేశారు. ఆయన మూడు పట్టణాల్లో సంఘ స్థాపనల్లో పనిచేసి. హంగేరియన్ చర్చెస్ ఆఫ్ క్రైస్ట్ లోని శిక్షణా విభాగమైన ఎల్.ఈ.టి. క్రిస్టియన్ పౌండెషన్ మరియు బైబిల్ స్కూలు వృద్ధిలో ఎంతో కృషి చేశారు.*